జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, జనవరి 28, 2025 పేజీలు: 9





### ప్రకృతి పట్ల ప్రేమ వైజ్ఞానిక దృక్పథం రాజ్యాంగ పరిరక్షణతోనే

# సమాజ శ్రేయస్సు

## తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక టూరిజం సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




**కొల్లాపూర్ జనవరి 27 ప్రజా జ్యోతి**
సోమశిల గ్రామంలో పర్యాటక కేంద్రం పరిధిలో ఉన్న క్యాటజీలో ఆవరణలో ప్రకృతి వైజ్ఞానిక యాత్రలోమంత్రిజూపల్లి.సోమశిల కృష్ణానది తీరాన విజ్ఞాన దర్శిని నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వైజ్ఞానిక యాత్ర కార్యక్రమంలో పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

- మిగతా 2లో..

### మున్సిపల్ ఎన్నికల నామినేషన్

# సజావుగా నిర్వహించాలి

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



2 లో

# గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం కట్టబెట్టాలి

## ఎంపీ డీకే అరుణ



2 లో

**గద్వాల జనవరి 27 (ప్రజాజ్యోతి డివిజన్)**
మున్సిపాలిటీ ఎన్నికల షెడ్యూల్ నేడు వెలువడే అవకాశం ఉందని,అన్ని మున్సిపాలిటీల్లో పోటీకి బీజేపీ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని ఎంపీ డీకే అరుణ తెలిపారు.గద్వాల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టణ ప్రజలను ఆమె కోరారు.గత పదేళ్ళుగా గద్వాల అభివృద్ధిని పట్టించుకున్న నాయకులు లేరని విమర్శించారు. మున్సిపాలిటీల్లో పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయని,ఇండ్లు లేని నీరుపేదలు ఇప్పటికీ

### మానవ--వన్యప్రాణి సంఘర్షణ నివారణకు

# సమగ్ర కార్యాచరణ

## అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో మానవ--వన్యప్రాణి సంఘర్షణను తగ్గించి పూర్తిగా నివారించే దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.అటవీ, పశుసంవర్ధక, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, జిల్లా పరిషత్ శాఖలు, అటవీ రేంజ్ అధికారులు సమన్వయంతో ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వన్యప్రాణుల దాడుల వల్ల మానవ ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మానవ--వన్యప్రాణి సంఘర్షణను నివారించేందుకు వినూత్న చర్యలపై తమ సూచనలు, సలహాలు తెలియజేయాలని అధికారులను కలెక్టర్ కోరారు. సమావేశంలో వ్యవసాయ అధికారులు అడవి పందుల దాడుల వల్ల రైతుల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని వివరించారు. దీనిపై స్పందించిన అటవీ శాఖ అధికారులు, గ్రామస్థాయిలో

- మిగతా 2లో..



# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సజావుగా నిర్వహించాలి

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**నాగర్ కర్నూల్ జనవరి 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొని మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి రెండో సాధారణ మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్?లో నాగర్?కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్?తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉండేందున ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, తప్పిదాలు లేకుండా నిర్వహించేలా జిల్లా ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని, జిల్లాలోనినాగర్?కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల్లో 65 వార్డులు, 131 పోలింగ్ కేంద్రాలు, ఎన్నికలను చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. బుధవారం ఈనెల 28వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణపై మున్సిపాలిటీ అధికారులతో తరచూ టెలీ కాన్ఫరెన్స్?లు, వీడియో కాన్ఫరెన్స్?లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించబడతాయని, మిగతా ఎన్నికల ప్రక్రియ అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి మాస్టర్ శిక్షకుల ద్వారా అవసరమైన శిక్షణతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రకృతి పట్ల ప్రేమ వైజ్ఞానిక దృక్పథం రాజ్యాంగ పరిరక్షణతోనే సమాజ శ్రేయస్సు

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, జోహార్ లాల్ నెహ్రూ స్వతంత్రం రాకముందే 1946లో రాసిన డిస్కవరీ ఆఫ్ ఇండియాలో సైన్స్ టెంపర్ గురించి పరిచయం చేశారని ప్రకృతి వైజ్ఞానిక యాత్ర భాగంలో మంత్రి మాట్లాడారు. విజ్ఞాన దర్శిని ది నెహ్రూ సెంటర్ నేచర్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను మంత్రి అభినందించారు భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ప్రకృతి ప్రయాణాల గురించి వివరించారు.సాధారణంగా ప్రభుత్వాలు చేయాల్సిన సామాజిక బాధ్యతాయుతమైన పనిని స్వచ్ఛందంగా తమ భుజాలపై వేసుకుని ప్రజలను చైతన్యం చేస్తున్న జన విజ్ఞాన వేదిక నిర్వాహకులకు మంత్రి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనప్పటికీ వెనకడుగు వేయకుండా సమాజ శ్రేయస్సు కోసం ప్రకృతిని కాపాడుకోవడం ప్రజల్లో వైజ్ఞానిక దృక్పథం పెంపొందించడం పట్టుదలతో పనిచేస్తున్న తీరు అద్భుతమని మంత్రి కొనియాడారు.శాస్త్రీయ ఆలోచనా విధానంతో పాటు దేశ ప్రజలందరికీ రక్షణ కవచమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి గుర్తు చేశారు సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలు వివక్ష వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కూడా యువత మేధావులు కృషి చేయాలని కోరారు.

ఇట్టికార్యక్రమ నిర్వహణకు అయ్యే వ్యయం కోసం రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుండి నిధులు మంజూరు చేస్తానని మంత్రి సభ వేదికపై హామీ ఇచ్చారు.భవిష్యత్తులో మరిన్ని వైజ్ఞానిక యాత్రలను ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సాంస్కృతిక సార?ధి చైర్ ప?ర్స?న్ వెన్నెల గ?ద్ద?ర్, క?వి జ?య?రాజ్, విజ్ఞాన దర్శిని' సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ర?మేష్, జన విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి భారీ విజయం కట్టబెట్టాలి

ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పిల్లికుంట్లలో మంత్రి హోదాలో ఉన్నప్పుడు 3 వేల మందికి పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రైవేటు భూములను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి,మార్కెట్ రేటు ప్రకారం పేదలకు ఇవ్వాలని భావించి,సొంత నిధులు ఖర్చు చేసి 78 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు.గద్వాల ఎమ్మెల్యే బీఆర్ఎస్?లో ఉన్నారా, కాంగ్రెస్?లో ఉన్నారా అనేది ప్రజలకు తెలుసన్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే ఆ పార్టీ తరఫున ఓట్లు అడగాలని,కానీ అలా చేయడం లేదని,ఎమ్మెల్యే కాంగ్రెస్?లో కొనసాగుతున్నట్టు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.అభివృద్ధి కోసం అధికార పార్టీలోకి వెళ్లాలని చెప్పేవారు,తాము ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్లాట్ల పట్టాలు తీసేసి డబుల్ బెడ్?రూం ఇండ్లు నిర్మిస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ చూపారని,కానీ ఇప్పటికీ పేదలకు ఆ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు.గద్వాలలో ఆసుపత్రి,స్కూల్,కాలేజ్?లకు కూడా అదే భూమిని వినియోగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని స్పష్టం చేశారు.సొంత స్థలం ఉంటేనే ఇండ్లు ఇస్తామని చెప్పడం ద్వారా పట్టణ ప్రజలను పదేపదే మోసం చేస్తున్నారని ఆరోపించారు.రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించేందుకు నెట్టెంపాడు ప్రాజెక్టును పోరాడి తీసుకొస్తే,దానిని బీఆర్ఎస్ చేసినట్టు చెప్పుకోవడం సరికాదన్నారు. స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు.గద్వాల చీరలకు మంచి వ్యాపారం ఉన్నప్పటికీ,చేనేత పార్కు పరిస్థితి మాత్రం ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలకు బాగా తెలుసన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 21 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చారని గుర్తు చేస్తూ,కుల మత భేదాలు లేకుండా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు.డబ్బు ప్రలోభాలకు ఓటు అమ్ముకోకుండా,పని చేసే వ్యక్తులను గుర్తించి ఓటు వేయాలని కోరారు.ప్రతి మున్సిపల్ వార్డులో బీజేపీ విజయఢంకా మోగాలని ఆకాంక్షించారు. గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే పార్టీ టిక్కెట్లు ఇస్తుందని,టిక్కెట్ ఎవరికొచ్చినా అందరూ కలిసి బీజేపీ విజయానికి కృషి చేయాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు

**నాగర్ కర్నూల్ : జనవరి 27ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ సిగ్నల్స్ పనులను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం శ్రీపురం చౌరస్తా దగ్గర అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లుతనిఖీచేసి దిశనిర్దేశాలు చేసారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# మానవ--వన్యప్రాణి సంఘర్షణ నివారణకు సమగ్ర కార్యాచరణ

గ్రామసభలు నిర్వహించి తీర్మానం అనంతరం అనుమతితో లైసెన్సు ఉన్న షూటర్ల ద్వారా అడవి పందుల నియంత్రణ చేపట్టాలని సూచించారు. చిరుతపులులు పశువులు, గొర్రెలు, మేకలపై దాడులు చేస్తున్న ఘటనలపై కూడా చర్చ జరిగింది. ఇటువంటి సందర్భాల్లో రైతులకు నష్టపరిహారం చెల్లిస్తున్నామని, నివాస ప్రాంతాల సమీపంలో చిరుతలు లేదా పులులు కనిపిస్తే ట్రాప్?లు ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచి తక్షణమే పట్టుకునే చర్యలు చేపడుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు.

కోతుల బెడద వల్ల కూరగాయలు, పండ్ల తోటలు, ఇతర పంటలు దెబ్బతింటున్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా పంచాయతీలు, మున్సిపాలిటీలు, అటవీ శాఖ సమన్వయంతో కోతులను పట్టుకొని అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

అలాగే రోడ్డు ప్రమాదాల్లో జింకల మరణాలు, వ్యవసాయ పొలాల్లోకి మొసళ్ల ప్రవేశం, పాముల బెడద అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ అంశాలపై కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో స్వచ్ఛందంగా ముందుకొచ్చే యువకులను గుర్తించి 'వన్యప్రాణి వారియర్ కమిటీలు' ఏర్పాటు చేయాలని, అటవీ, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖలు కలిసి వారికి శిక్షణ అందించాలని సూచించారు. వన్యప్రాణుల దాడుల వల్ల పశువులు, గొర్రెలు, మేకలు కోల్పోయిన రైతులకు, అలాగే పంట నష్టం వాటిల్లిన రైతులకు తక్షణమే సరైన అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. పాములు కనిపిస్తే వాటిని చంపకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని, శిక్షణ పొందిన పాము పట్టేవారిని సంప్రదించి వాటిని అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మానవ--వన్యప్రాణి సంఘర్షణ నివారణలో సమాజ భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, ఎన్?ఎస్?ఎస్?, ఎన్?సీసీ, ఇతర స్వచ్ఛంద సంస్థలు, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు, గ్రామాల నుంచి ఆసక్తి గల యువతను భాగస్వాములుగా చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వారికి అవసరమైన శిక్షణతో పాటు కనీస పరికరాలు అందించి గ్రామస్థాయిలోనే సమస్యలను ఎదుర్కొనేలా చేయాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో జాతీయ రహదారులు, రైల్వే పట్టాల సమీపంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వన్యప్రాణులు సురక్షితంగా వెళ్లేందుకు అండర్?పాస్?లు నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో మానవ--వన్యప్రాణి సంఘర్షణను తగ్గించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, డీపీఓ వెంకట రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, డీఆర్?డీఏ నరసింహులు, పశుసంవర్ధక శాఖ జేడీ మధుసూదన్, ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్?వో గిరీష్, ప్రొఫెసర్ బి. సదాశివయ్య, సీనియర్ సిటిజన్ రాజ సింహుడు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ బ్యాంక్ యూనియన్ సమ్మె

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 27:**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ యూనియన్ సమ్మె కార్యక్రమంలో పాల్గొనయునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఐసిఈయు ప్రధాన కార్యదర్శి బి.రంగారావు మాట్లాడుతూ..భారతదేశమంతట ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు మంగళవారం ఒక్కరోజు సమ్మెకు పిలుపుఇవ్వడం జరిగింది.అట్టి సమ్మెకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఐసిఈయు గద్వాల బ్రాంచ్ సెక్రటరీ బి రంగారావు మద్దతు తెలిపినారు.అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న ఈ సమ్మెకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏఎల్ఎల్ ఈ ఏ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ కార్యకలాపాలు తలమానికంగా కొనసాగుతున్నాయి.ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జనధన్ యోజన ద్వారా కనీసం మొత్తం లేకుండా కూడా ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్స్ 95% ప్రభుత్వ రంగ బ్యాంకులో ఉపయోగపడ్డాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులే అమలు పరుస్తున్నాయి ప్రజల నుండి చిన్న మొత్తాలను డిపాజిట్ల రూపంలో స్వీకరించిపారిశ్రామికవేత్తలకు కోటానుకోట్ల రూపాయలను రుణాలుగా అందించి భారత పారిశ్రామిక అభివృద్ధి కోసం ఎంతో దోహదపడుతున్నది ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే.ప్రపంచవ్యాప్తంగా చూసినప్పుడు భారత బ్యాంకింగ్ వ్యవస్థ అత్యంత తక్కువ నష్టాలతోకొనసాగుతున్నది ఇంత పటిష్ట పరిస్థితిలో ఉన్న భారత బ్యాంకింగ్ వ్యవస్థను విఛ్చిన్నం చేసే దిశగా 27 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉంటే వాటిని 12 బ్యాంకులుగా చేశారు. ఇంతటితో ఆగక భవిష్యత్తులో మరింతగా కుదించి దేశవ్యాప్తంగా ఐదు లేదా మూడు లేదా ఒకటే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండే ప్రయత్నాలు జరుగుతున్నాయి దీని ద్వారా సాధారణ ప్రజానీకానికి బ్యాంకింగ్ సేవలు దూరం అవ్వడమే కాకుండా ప్రైవేట్ పెత్తనం పెరిగిపోతుంది అనీ బి. రంగారావు తెలిపారు.ఇప్పటికే ప్రైవేటు కార్పొరేట్లకు ఇచ్చిన అనేక రుణాలను వసూలు చేయడానికి బ్యాంకులకు స్వయం ప్రతిపత్తి లేదు ప్రభుత్వ అజమాయిషి కొనసాగుతున్నది.నేడు బ్యాంకింగ్ సంఘాలు తలపెట్టిన సమ్మెలో ఇది అత్యంత ప్రధానమైనటువంటి అంశం.బ్యాంకులలో వ్యాపారందినదినాభివృద్ధి జరుగుతుంటే కావలసినంత కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో సర్వీస్ లకు అనేక అంతరాయలు ఏర్పడుతున్నాయి. అందుచేత తక్షణమే కొత్త నియామకాలు చేపట్టి ఇప్పుడు ఉన్న సిబ్బందిపై ఒత్తిడి తగ్గించడమే కాకుండా మెరుగైన సేవలను ప్రజానీకానికి అందించి తద్వారా బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టపరిచే చర్యలు చేపట్టాలని కోరడంమైనది.పర్మనెంట్ నియామకాలు చేపట్టకుండా కాంట్రాక్టు నియామకాలు చేపట్టి అత్యంత తక్కువ వేతనాలు చెల్లిస్తూ విపరీతమైన దోపిడీ



బ్యాంకు రంగంలో కూడా ఉన్నది ఈసమ్మె ద్వారా దీన్ని కూడా ఉద్యోగ సంఘాలు వ్యతిరేకించడం హర్షనీయమైనది.ప్రపంచవ్యాప్తంగా ఐదు రోజుల పని దినం అమలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వము ఈ దేశంలోని బడా కార్పొరేట్ల ఒత్తిళ్లకు తలోగ్గి భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఆరు రోజుల పని దినాన్ని కొనసాగిస్తున్నది దీనిని పూర్తిగా వ్యతిరేకించాలి రంగారావు తెలిపారు. బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ఇన్సూరెన్స్ రంగాన్ని కూడా విచిన్నం చేసే ఆలోచనలలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. అందులో భాగంగానే ఇన్సూరెన్స్ రంగాల్లో ఎఫ్డిఐ ని100% పెంచింది. 2022లో ఐపీఓ ద్వారా 6.5%వాటాలను విక్రయించి పెద్దగా ప్రభుత్వం లాభపడలేదు. అయినప్పటికీ ఎల్ఐసి నుండి మరిన్ని వాటాలు ఉపసంహరణకు కేంద్రం పావులు కదుపుతున్నది. ఐఆర్డిఏకు అపరిమిత అధికారులు ఇవ్వడం ద్వారా ప్రైవేట్ రంగాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టింది.వీటన్నింటికీ తోడు కార్మికులకు కార్మిక సంఘాలకు ఎలాంటి హక్కులు లేకుండా నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమలు తీసుకొచ్చింది.29 కేంద్ర కార్మిక చట్టాల స్థానంలో రూపొందించిన ఈ లేబర్ కోళ్లు భవిష్యత్తులో ఎలాంటి కార్మికులకు అక్కులు లేకుండా చేయనున్నాయి వీటన్నిటిని కూడా మనమందరము ఐక్యంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉన్నది. బ్యాంకింగ్ సమ్మెకు మద్దతు తెలియజేస్తూ భవిష్యత్తులో కార్మిక వర్గమంతా ఉమ్మడిగా కార్యక్రమాలు చేపట్టకపోతే మన ఉనికికే ప్రమాదం ఏర్పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అనీ రంగారావు తెలిపారు.ఈ ఉద్యమం కస్టమర్లకు వ్యతిరేకం కాదు స్థిరమైన మానవీయ మరియు సమర్థవంతమైన బ్యాంకింగ్ వ్యవస్థ కోసం విశ్రాంతి పొందిన బ్యాంకర్ దేశానికి మెరుగ్గా సేవ చేస్తాడు.సమతుల్య ప్రామిక శక్తి ఆర్థిక చిరత్వాన్ని బలపరుస్తుంది.ఐదు రోజుల బ్యాంకింగ్ ఒక విలాసం కాదు ఇది ఆర్థిక మరియు మానవ అవసరం అనీ రంగారావు తెలిపారు.

# రాజోలి మండల అధికారులు తాత్కాలిక భవనాలు స్థల పరిశీలన



**రాజోలి (ప్రజా జ్యోతి) జనవరి 27:**
మంగళవారం రోజున కొత్త రాజోలి మండల అఖిలపక్ష కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తాత్కాలిక ఎంపీడీవో భవనాలు,మండల ఎంపీడీవో సయ్యద్ అబ్దుల్ ఆదేశాలతో కింది స్థాయి అధికారులను కొత్త రాజోలిలో ఉండే పాఠశాల భవనాలు ఎంఈఓ భగీరథ రెడ్డి సమక్షంలో కొత్తగా నిర్మించే మండల ప్రభుత్వ భవనాల కొరకు ఎమ్మార్వో రామ్మోహన్ ఆదేశాలతో స్థల పరిశీలన చేయడం జరిగింది.

కొత్త రాజోలి ప్రజలు ఎన్నో రోజులనుండి ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారం కొరకు మార్గం ఏర్పడినందుకు ప్రజలు సంతోష వ్యక్తి పరుస్తున్నారు.కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లాస్థాయి నుండి మండల గ్రామ అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ మండల భవనాలు కొత్త రాజోలి గ్రామంలోని నిర్మించే విధంగా ప్రతి ఒక్కరి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.అట్టి విషయాన్ని దృష్టిపెట్టుకొని ఇట్టి విషయం మీద అఖిలపక్ష కమిటీ సభ్యులంతా కలిసి మండల అధికారులకు తాత్కాలిక భవనాలు స్థల పరిశీలన చేయండి అని



కోరడంతో వెంటనే స్పందించిన మండల అధికారులు వారికి కిందిస్థాయి అధికారులను పంపించి మావంతు సహాయ సహకారాలు అందిస్తామని మాపై అధికారులతో చర్చించి కొత్త రాజోలి అభివృద్ధి కొరకు కృషి చేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేయడంతో కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మండల అధికారులైన ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు ఎంఈఓ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు"

**గద్వాల జనవరి 27(ప్రజా జ్యోతి డివిజన్):**
సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణాలు,వాణిజ్య సంస్థలు,కర్మాగారాలు,మోటారు రవాణా సంస్థలు,సహకార సంస్థలు,ధార్మిక లేదా ఇతర ట్రస్టుల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు సహాయ కార్మిక కమిషనర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు ఫారములు సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందవచ్చును.దరఖాస్తులను ఫిబ్రవరి 15వ,తేదీ లోపు సంబంధిత కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరారు.అసంపూర్తిగా ఉన్నవి లేదా గడువు ముగిసిన తరువాత సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడును.2024--25 విద్యా సంవత్సరంలో దిగువ తెలిపిన కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి వారి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు చెల్లించబడును.పదవ తరగతి,ఐటిఐ వారికి రూ.1,000లు,పాలిటెక్నిక్ వారికి రూ.1,500లు,ఇంజనీరింగ్, మెడిసిన్,లా,బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ వెటర్నరీ,బీఎస్సీ నర్సింగ్,బీఎస్సీ హార్టికల్చర్, బీసీఏ,ఎంసీఏ,బి ఫార్మసీ,ఎం ఫార్మసీ,బీబీఏ,ఎంబీఏ,డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్,పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ కోర్సుల వారికి రూ.2,000లు, మార్కుల శాతం ఆధారంగా అభ్యర్థులు ఎంపిక చేయబడతారు.ఎంపికైన అభ్యర్థుల ఉపకార వేతనాలు సంబంధిత సహాయ కార్మిక కమిషనర్లు మే డే నాటికి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని తెలిపారు.

## క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి సహాయం చేసిన అజయ్ సేవాదళం సభ్యులు

### -పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 27:**
కర్నూలు పెంచికలపాడు విశ్వభారతి హాస్పటల్లో క్యాన్సర్ తో బాధపడుతున్న వేముల గ్రామానికి చెందిన లక్ష్మీ నారయణ కుమార్తె యమీని 4 సంవత్సరాల పాప క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న విషయం తెలుసుకున డాక్టర్ వి ఎం.అజయ్ ఆదేశాల మేరకు అజయ్ సేవాధళం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు మాజీ జెడ్పిటిసి కాశ పోగు రాజు మాట్లాడుతూ..ఈ చిన్నారి అనారోగ్య విషయంలో ఎంతవరకు అయినా మేము సహాయం చేయడానికి ముందుంటామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల మాజీ జెడ్పీటీసీ కాశపోగు రాజు,నారయణపురం సురేష్,అజయ్ సేవాధళం తాలూకా అధ్యక్షుడు మతిన్,సభ్యులు రాయల్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ గీతమ్మ మృతి

గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 27: మాజీ కౌన్సిలర్ గీతమ్మ మృతి
గద్వాల పట్టణంలోని 3వ వార్డ్ మాజీ కౌన్సిలర్ గీతమ్మ నాగులు యాదవ్ భార్య అనారోగ్యం కారణంగా మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు.అట్టి విషయం తెలిసిన వెంటనే గద్వాల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు,గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ బి.యస్.కేశవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి స్వగృహానికీ చేరుకొని గీతమ్మ పార్థివదేహాని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. నాగులు యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. బాసు హనుమంతునాడు వెంట,మాజీ కౌన్సిలర్లు మహేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోటేష్ నరసింహులు,రంజిత్,బీచుపల్లి,కమ్మరాము గంజిపేటరాజు, శ్రీరాములు,నాగరాజు, జగదీష్,వంశీ,రాజు,చాకలి శ్రీనివాసులు, రవి,రాజేష్,వీరేష్ మరియు తదితరులు ఉన్నారు.



# ప్రకృతి వ్యవసాయానికి బలమైన పునాది

## – మహబూబ్నగర్లో కృషి సఖీలకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం



**మహబూబ్?నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రకృతి వ్యవసాయాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో కృషి సఖీలు వెన్నెముకలాంటివారని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ అన్నారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ లో భాగంగా కృషి సఖి/సీఆర్?పీ (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్)లకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మహబూబ్?నగర్ రైతు శిక్షణ కేంద్రంలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం జనవరి 27 నుంచి 31 వరకు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్?నగర్ జిల్లాలోని 17 మండలాల్లో 20 క్లస్టర్లలో ప్రకృతి వ్యవసాయ పథకం అమలులో ఉందన్నారు. ఒక్కో క్లస్టర్?లో 125 ఎకరాలు లేదా 125 మంది రైతులు (ఒకటి లేదా రెండు గ్రామపంచాయితీలు) ఉంటారని, ప్రతి క్లస్టర్?కు ఇద్దరు కృషి సఖీలు/సీఆర్?పీలు చొప్పున జిల్లాలో మొత్తం 40 మంది కృషి సఖీలు పనిచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో కృషి సఖీలకు శిక్షణ అందించేందుకు ఎల్?ఎన్?ఎఫ్?ఐగా ఎకో క్లబ్, మహబూబ్?నగర్ (ఎన్?జీఓ)ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎకో క్లబ్ విధులను వివరిస్తూ, కృషి సభలు, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు, ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి గల రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ డెమో ఫారం నిర్వహిస్తూ కనీసం మూడు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 10 మంది రైతులను కలిగి ఉండాలని సూచించారు.
అలాగే ఒకేసారి 50 మందికి శిక్షణ ఇచ్చే విధంగా శిక్షణ తరగతులు, ప్రొజెక్టర్, స్క్రీన్ వంటి వీడియో పరికరాలు, భోజనశాల తదితర మౌలిక వసతులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అరుణ, ఏడీఏ పైమాపతి, మాధవి, రాంపాల్, గోపి, రాజేందర్ అర్వాల్, ఏఓ టెక్నికల్ యూత్ సుల్తాన, సూపర్ ట్రైనర్ మల్లారెడ్డి పొల్లా తదితరులు పాల్గొన్నారు.

# చేతులెత్తి దండం పెడతా ట్రాఫిక్ రూల్స్ పాటించండి

## స్థానిక ఎస్ఐ మాధవరెడ్డి



**కల్వకుర్తి, జనవరి 27 (ప్రజా జ్యోతి)**
చేతులెత్తి దండం పెడతా ట్రాఫిక్ రూల్స్ పాటించండి అని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి అన్నారు.తెలంగాణా ప్రభుత్వం ప్రారంభించిన అరైవ్, అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో కృష్ణవేణి పాఠశాలతో విద్యార్థులు మానవహారం నిర్వహించి, ప్రమాదాలు ఏ విధంగా జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మీ యాడ్స్ సహకారంతో ఎల్ఈడి ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నాం కానీ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ ఆర్సి ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు హెల్మెట్, కార్లకు సీటు బెల్టులు తప్పనిసరి పాటించి అనుకున్న గమ్యానికి చేరుకోవాలన్నారు. మద్యం తాగి డ్రైవ్ చేస్తే నీతో పాటు నీ కుటుంబం కూడా పెద్దదిక్కుని కోల్పోతుందని గుర్తు చేశారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి ఇతరుల ప్రాణాలు కాపాడాలని కోరారు. పాదాచారుల రక్షణ డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరి భాధ్యత అని అన్నారు. రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయరాదని, పోలీస్ వారు ఒకవేళ చాలనాలు విధిస్తే సమాయనుసరంగా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దమారూర్ గ్రామశీలో జ్యోతిర్లింగ మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది





**చిన్నంబావి,జనవరి 27 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రాములవారి దేవాలయంలో మంగళవారం మహా పడిపూజతో పాటు 12 జ్యోతిర్లింగాల మహా అభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. 41 రోజుల దీక్షలో ఉన్న శివ స్వాములు మాలలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొనగా, గ్రామ భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి వందల సంఖ్యలో శివ స్వాములు హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి శివ స్వాములు గ్రామానికి చేరుకొని, రాములవారి దేవాలయం నుంచి ప్రారంభమైన పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామ వీధుల గుండా ఊరేగింపు అనంతరం తిరిగి ఆలయానికి చేరుకొని మహా పడిపూజ, 12 మెట్ల జ్యోతిర్లింగాల పట్టాభిషేకాన్ని నిర్వహించారు.వేద పండితులచే గోమాత పూజ, శ్రీమంత పూజలు జరగగా, ఆలయ ప్రాంగణంలో శివ స్వాములు పుట్టమన్ను, విభూది, నూనె కలిపి 1116, లింగాలను స్వయంగా తయారుచేసి అభిషేకం నిర్వహించారు. శివపార్వతుల పల్లకి సేవ, భజన కీర్తనలతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది.కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు బియ్యం, నూనె, కూరగాయలు, నగదు రూపంలో విరాళాలు అందించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు, దీక్ష స్వాములు విరాళదారులకు శివపార్వతుల అనుగ్రహం కలగాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు, పాడిపంటలు నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బి. నరసింహా రెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, హనుమంతు రావు, రమణయ్య పూజారి, చుక్క రావు, ఉప సర్పంచ్ నరేష్, ధర్మ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, భగవంతు రెడ్డి, విష్ణు రెడ్డి పత్రిక మిత్రుడు శ్రీనివాసులు, తిక్కన్న కర్ణయ్య, చట్టమోని ఆంజనేయులు, బాలస్వామి, తెలుగు నరసింహ, సంపత్ కుమార్, మూగి వెంకటేశ్వర్లు,శివ స్వాములు పెద్ద గ్రామస్తులు ఎత్తున తదితరులు పాల్గొన్నారు,

## జాతీయస్థాయి నెట్బాల్ పోటీలకు పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకులం క్రీడాకారుల ఎంపిక





**ధన్వాడ జనవరి 27(ప్రజా జ్యోతి)**
మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్?లో ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించనున్న 69వ జాతీయస్థాయి ఎస్?జీఎఫ్?ఐ (రా+ఖీ×) అండర్ 17 బాలుర నెట్?బాల్ పోటీలకు పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకులం పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారుపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే శివ మరియు కే అరుణ్ లు తెలంగాణ రాష్ట్ర అండర్ 17 బాలుర నెట్?బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు
ఈ నెల 16 నుంచి 18 వరకు ఖమ్మం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్?బాల్ పోటీల్లో వీరు ప్రతిభావంతమైన ఆటతీరును ప్రదర్శించి ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా జట్టు ఫస్ట్ రన్నర్-అప్?గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించడంలో కీలక పాత్ర పోషించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు వారి అద్భుత ప్రదర్శనతోనే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక సాధ్యమైందన్నారు
ఈ సందర్భంగా క్రీడాకారులను కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ పీ ఈ టి ఆంజనేయులు హౌస్ ఇన్?చార్జ్ అనిల్ కుమార్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హర్షాతిరేకాలతో అభినందించారు

## కల్యాణ లక్ష్మి తో పేదింట్లో వెలుగులు



**చిన్నంబావి, జనవరి 27 (ప్రజాజ్యోతి):**
పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ అన్నారు. మంగళవారం చిన్నంబావి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పెద్దమారూర్ గ్రామానికి చెందిన జల్లి రాధ, పగిడాల సాయినీల, కల్వకోల్ శంకరమ్మ లకు ఒక్కొక్కరికి రూ.1,00,116/- (ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయలు) విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కల్వకోల్ హుస్సేనయ్యలు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ మాట్లాడుతూ, కల్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, కే.ఎల్లయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

**మల్దకల్ జనవరి 27(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు మంగళవారం నుంచి అల్పాహారం అందజేయడం ప్రారంభించడమైనది.నేటి నుండి పరీక్షల వరకు 34 రోజులు ప్రతి రోజు ఒక్కొక్క రకమైన ఆల్ఫాహరము సాయంకాలం అందించబడుతుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు శుభ,భాస్కర్,జాకీర్ హుస్సేన్,పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# చిన్నంబావి,మండల కేంద్రంలోని శ్రీశైలం నిర్వాసితులు అత్యవసర సమావేశం

## -40 ఏళ్ల నిరీక్షణ... శ్రీశైలం నిర్వాసితుల

**చిన్నంబావి, జనవరి 27 (ప్రజాజ్యోతి)**

శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ఇప్పటికీ ఉద్యోగాలు దక్కకపోవడంతో చిన్నంబావి మండల కేంద్రంలో మంగళవారం నిర్వాసితులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నిర్వాసితుల కమిటీ సభ్యులు డాగోజీరావు ముఖ్య అతిథిగా హాజరై వివిధ గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులతో చర్చించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మూడు జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులతో నిర్వాసితుల సమస్యలపై ఎప్పుడు సమావేశం ఏర్పాటు చేస్తారన్న అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది.

జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సంబంధిత ఎమ్మెల్యేలు, సీఈ, ఎస్?ఈలతో కలిసి సమావేశం నిర్వహించి శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగాలపై తుది నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని నిర్వాసితులు అభిప్రాయపడ్డారు.గత 40 ఏళ్లుగా రాజకీయ నాయకులు మమ్మల్ని పట్టించుకోలేదని సమావేశంలో పాల్గొన్న నిర్వాసితులు వేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని. అన్నారు.గత ఆరు నెలల క్రితం జటప్రోల్? గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్.ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదే సభలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కూడా నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతో మాట్లాడారని తెలిపారు. అయితే



ఇప్పటివరకు ఆ హామీలపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు."మాకు ఉద్యోగాలు వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫోటో, జూపల్లి కృష్ణారావు గారి ఫోటో మా గుండెల్లో పెట్టుకుంటాం" అంటూ నిర్వాసితులు భావోద్వేగంగా చెప్పారు.కావున మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తక్షణమే చొరవ తీసుకుని మూడు జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి శ్రీశైలం నిర్వాసిత ప్రాంతాల ప్రజలకు ఉద్యోగాలు కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని నిర్వాసితులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాయ గౌడ్ నటరాజ్ గూడెం శాంతయ్య రాఘవేంద్ర శెట్టి నటరాజ్ బిచ్చన్న బెక్కెం కాంతయ్య రామన్ గౌడ్ హోటల్ హుస్సేన్ నాయుడు పెంచికలపాడు కుర్మయ్య బాబుమియా ఆనంద్ రామకృష్ణ పాత్రికేయ మిత్రులు విష్ణు సాగర్ శ్రీనివాసులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తుతో పోరుకు సిద్ధం

**యువతకు రాజకీయ భవిష్యత్తు కల్పించేందుకు జనసేన పార్టీ అవకాశం**

**-రాష్ట్ర యువజన విభాగం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 27 (ప్రజా జ్యోతి): మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని రాష్ట్ర యువజన విభాగం నాయకులు, మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలోజనసేన పార్టీ నాయకుకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల వార్డుల నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం జరిగిందని,ఈ రోజు మరి కొంత మంది పేర్లను ఖరారు చేసామని తెలిపారు. ఈ సారి తెలంగాణ వ్యాప్తంగా జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేసి కొన్ని సీట్లు కైవసం చేసుకుంటుందని,మన నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కూడా కొన్ని సీట్లు అయిన కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మక్తల్ మున్సిపాలిటీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్లి ప్రతి వార్డులో గట్టి పోటీ ఇచ్చి గెలుపు దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో జనసేన పార్టీని బలపోచం చేసేందుకు గట్టిగా పని చేస్తాం అనే వాళ్లకు, ముఖ్యంగా యువకులకు పార్టీ బీ ఫారం అందించేందుకు జనసేన పార్టీ



ముందుంటుందని అని తెలిపారు. కావున మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు,యువకులు ఆలోచనతో గతంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగినటువంటి అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన రెండేళ్ల పాలనలో చేసినటువంటి అభివృద్ధిని ప్రజలు గమనిస్తూ జనసేన పార్టీ ఆశయ సిద్ధాంతాలను ఆదరించి జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదిస్తారని ఆయన అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎక్కడ కూడా వెనక తగ్గకుండా అందరూ కలిసికట్టుగా ప్రజల ముందుకు వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనస్నాపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ నామినేషన్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్?నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్?నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.నామినేషన్ కేంద్రానికి వచ్చే అభ్యర్థులు, ప్రతిపాదకులు, మద్దతుదారులు వేర్వేరు మార్గాల ద్వారా రాకపోకలు సాగించేలా ప్రణాళిక రూపొందించాలని, అనధికార గుంపులు చేరకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన పోలీస్ సిబ్బందిని నియమించడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నిబంధనల ప్రకారం జరగాలని, కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మున్సిపల్ నామినేషన్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి బందోబస్తుతో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి, ఎలక్షన్ సెల్ డీఎస్పీ గిరి బాబు, వన్?టౌన్ ఇన్?స్పెక్టర్ అప్పయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ధాత్రుత్వం చాటుకున్న సూపరింటెండెంట్ ఎం.రవి

**-ఆసుపత్రికి బి.పి ఆపరేటర్లు అందజేత**



**నాగర్ కర్నూల్ : జనవరి 27ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.రవి మంగళవారం జనరల్ ఆసుపత్రి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ కు 4 బి.పి.ఆపరేటర్లను రోగుల ఉపయోగాహర్తంఅందజేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పెరుగుతున్న రోగులకు ప్రతిరోజు సాధారణంగా రక్త ఒత్తిడిని పరీక్షించే బీపీ ఆపరేటర్లను గైనకాలజీ,ఆర్థోపెడిక్, సాధారణ శస్త్ర చికిత్స,ఫిమేల్ జనరల్ వార్డులకు అందజేశారు.ప్రజా ఆరోగ్యానికి వినియోగపడేవస్తువులు అందజేసినందుకు సూపరింటెండెంట్అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ ఉపసంచాలకులు వసంత్,పరిపాలానాధికారులు ఏ.రామచంద్రయ్య,కే.మహేశ్వర్,కార్యాలయసూపరింటెండెంట్ మీర్ గాలిబ్ అలీ,నర్సింగ్ అధికారి ఆనంద్,ఆసుపత్రి నర్సింగ్ అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి రాత్రికి హిటాచీలు జెసిబిలు మాయం

**-తోవిన చెరువులు ఎవరు పూడ్చాలి దానికి బాధ్యులు ఎవరు**



**ఎర్రవల్లి (ప్రజా జ్యోతి) జనవరి 27:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం ససానుల్ గ్రామంలోచేపల చెరువు నివేదికను విషయంలో మొన్నటి చాపల చెరువు విషయంలో జోరుగా పనులు చేస్తున్న హిటాచీలు నిన్నటి వరకు ఉన్న విటాచీలు రాత్రికి రాత్రి మాయం కావడం చాలా విడ్డూరంగా ఉందని రైతులు అవాక్కైపోయారు. అయితే రైతులు మాట్లాడుతూ..

నీటి మునక భూముల్లో నేచేపల చెరువులు వేశారని నివేదికను జిల్లా కలెక్టర్ కి ఆర్డిఓ కి అడిషనల్ కలెక్టర్ కి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి పంపాను అని చెబుతున్న ఎర్రవల్లి ఎమ్మార్వో ఇంకా నీటిమునక భూముల్లోనే చేపల చెరువులు ఉన్నాయి వాటి సంగతేమిటి వాటిపై ఏమి మిగతా 150 ఎకరాల సంగతేమిటి తవ్విన చెరువుల గుంతలు ఎవరు పూడ్చాలి హిటాచీలు వెళ్ళిపోతే వాటి సంగతి ఏమిటి మేము రైతులం అన్యాయమైపోతము వాటిని పూడచకపోతే మా బ్రతుకులు బొగ్గులవుతాయి దీనిపైన తక్షణమే చర్యలు తీసుకుని చెరువులు చదును చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరుతున్నాం.శ్రీశైలం ముంపు భూములలో ప్రభుత్వ అనుమతి లేకుండా సర్వే నంబర్ 3 49 350 351లో 14 ఎకరాల 31 గుంట భూమిలోయ చేపల చెరువులో తవ్వుతున్నారని గ్రామ సర్పంచ్ రైతులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా వెంటనే తాసిల్దార్ ఆర్ఐ గ్రామానికి వెళ్లి సర్వే చేసి నివేదికను జిల్లా కలెక్టర్ కి పంపినట్లు తాసిల్దార్ నరేష్ తెలిపారు.ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూములను సాగు చేయరాదని చెరువులకు వాడుకోరాదని నిబంధనలు ఉన్నా పట్టించుకోనందున ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి సర్వే చేసిన రెవెన్యూ అధికారులు సంబంధిత అదనపు కలెక్టర్ సమాచారం ఇచ్చారు. జెసిబి హిటాచీలు నిన్నటి వరకు ఉన్నాయని మంగళవారం రోజున ఉదయం చూసేసరికి స్థలంలో లేవని తెలిసింది.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అత్యున్నత వైద్య సేవలు

**- 5,02,412 మందికి ఓపీ సేవలు, 41,607 మందికి ఐపీ, ఐసీయూ సేవలు**

**- సంఖ్యల్లోనే స్పష్టమవుతున్న మహబూబ్?నగర్ ప్రభుత్వ ఆసుపత్రి సేవల విస్తృతి**

**మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్?నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పేద ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచనలు, సలహాల మేరకు ఆసుపత్రిలో సేవలను మరింత విస్తృతంగా అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. గత ఏడాదిలో ప్రభుత్వ ఆసుపత్రిలో 5,02,412 మందికి ఓపీ సేవలు, 41,607 మందికి ఐపీ, ఐసీయూ సేవలు అందించామని పేర్కొన్నారు.

ప్రసూతి విభాగంలో 7,906 కాన్పులు, కాన్పులతో పాటు 1,385 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు. ఆసుపత్రిలో మేజర్, మైనర్ కలిపి మొత్తం 43,040 శస్త్ర చికిత్సలు జరిగాయని వెల్లడించారు. మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, పాథాలజీ విభాగాల ద్వారా 6,22,399 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించామన్నారు.

గర్భిణీ స్త్రీలకు టిఫ్ఫా స్కాన్ 155, అల్ట్రాసౌండ్ స్కాన్ 3,036, ఈసీజీ 31,937, సీటీ స్కాన్ 10,320 మందికి నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా హెచ్ఐవీ టెస్టులు 19,796, టీబీ టెస్టులు 3,872, డయాలసిస్ సేవలు 7,270 మందికి అందించామని చెప్పారు.

క్యాన్సర్ బాధితులకు 456 మందికి పాలియేటివ్ చికిత్సలు, 240 మందికి కీమోథెరపీతో పాటు ఇతర వైద్య సేవలు అందించామని తెలిపారు. గృహ సందర్శన చికిత్సల ద్వారా 2,125 మందికి వైద్య సలహాలు, చికిత్సలు అందించామని పేర్కొన్నారు.

తలసీమియా 311, హీమోఫిలియా 168, పాముకాటు 911, కుక్కకాటు 11,522 బాధితులకు చికిత్సలు అందించామని, డెంటల్ విభాగంలో 3,206 మందికి సేవలు అందించామని తెలిపారు.

బ్లడ్ బ్యాంక్ ద్వారా 27 రక్తదాన శిబిరాలు నిర్వహించి 3,032 యూనిట్ల రక్తాన్ని సేకరించి అవసరమైన రోగులకు అందించామని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కింద జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆప్తమాలజీ, ఈఎన్?టి, గైనకాలజీ, పీడియాట్రిక్ విభాగాల్లో 5,000 ఆపరేషన్లు నిర్వహించామని వెల్లడించారు. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ కింద 40,761 మందికి వివిధ విభాగాల్లో చికిత్సలు, మందులు అందించామని తెలిపారు.





గత రెండు నెలలుగా సర్జరీ విభాగాన్ని అభివృద్ధి చేసి అపెండిసైటిస్, పిత్తాశయ రాళ్లు, గర్భాశయ సంబంధిత సమస్యలు, కుటుంబ నియంత్రణ వంటి 30కి పైగా లాప్రోస్కోపిక్ ఆపరేషన్లు నిర్వహించామని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ఆపరేషన్లకు 3--4 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుండగా, ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని వివరించారు.

ఇటీవల క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.

మంకాపూర్, కోయిలకొండ మండలానికి చెందిన 60 ఏళ్ల బాలస్వామికి చిన్న పేగు సమస్యతో రెండు గంటల పాటు శస్త్ర చికిత్స చేసి 40 సెంటీమీటర్ల పేగును తొలగించినట్లు, నవాబుపేట్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన 20 ఏళ్ల సుమలతకు అత్యవసర శస్త్ర చికిత్స చేసి 20 రోజులు చికిత్స అందించినట్లు తెలిపారు. నవపేట్ మండలం చౌడాపురానికి చెందిన 13 ఏళ్ల కుమార్?కు ప్లీహం గాయంతో క్లిష్ట ఆపరేషన్ నిర్వహించి ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు. అలాగే పాత పాలమూరుకు చెందిన 14 ఏళ్ల చరణ్?కు చిన్న పేగు రంధ్రం సమస్యతో తక్షణ శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు, రక్త పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ రంగా అజ్మీర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అనస్థీషియా హెచ్?వోడీ డాక్టర్ మాధవి, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ వంశీ యాదవ్, డాక్టర్ నాగరాజు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ ప్రేరణ, ఆర్?ఎంఓలు డాక్టర్ జరీనా బాను, డాక్టర్ శిరీష, డాక్టర్ దుర్గ, డాక్టర్ సమత, డాక్టర్ గణేష్, డాక్టర్ ఉమా, సిహెచ్ఓ రామ్ నాయక్, బ్లడ్ బ్యాంక్ ఇన్?చార్జ్ మసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి కృషి చెస్తా -ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్: జనవరి 27 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని‌ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని 3,7, 15,17,18 మరియు 20 వార్డులలో పర్యటించి కొత్త సిసి రోడ్లు,డ్రైనేజీలను ప్రారంభించారు.కొత్తనిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే నాగర్ కర్నూల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో నిలబెడతానని,అత్యధిక నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని,రాబోయే రోజుల్లో పట్టణంలోని అన్ని వార్డులలో సీసీరోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థలు పూర్తి చేస్తానని, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనైజ్ పనులు ఇప్పటికే పూర్తి కావస్తున్నాయని,మంచి నీటి అవసరాలకు గాను అమృత్ 2.0 కింద అన్ని వార్డులకు తాగునీటి పైప్ లైన్ వసతి కల్పిస్తున్నానని, తాను ఎల్లప్పుడూప్రజలకోసం పనిచేస్తానని,తాను ప్రజల మనిషినని ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్నా క్యాంప్ ఆఫీస్ కు వచ్చి తనను కలవవచ్చని,రాబోయే మున్సిపల్ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఎమ్మెల్యే గారితో పాటు పట్టణంలోని మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఆయా వార్డుల ప్రజలు ఉన్నారు.



# ఐఐఐటీ లక్ష్యంగా 150 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**- స్వంత నిధులతో 45 రోజుల కోచింగ్ క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఐ ఐ ఐ టీలో సీట్లు సాధించాలనే లక్ష్యంతో మహబూబ్?నగర్ నగరంలోని బోయపల్లి వద్ద ఉన్న వై టి సి బిల్డింగ్?లో 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో నిర్వహిస్తున్నారు.

మహబూబ్?నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 150 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ శిక్షణ అందిస్తున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మహబూబ్?నగర్ జిల్లాకు ఐ ఐ ఐ టీ కళాశాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. అయితే గత విద్యా సంవత్సరంలో మొదటి బ్యాచ్?లో మహబూబ్?నగర్?కు చెందిన విద్యార్థులు కేవలం 7--8 మంది మాత్రమే సీట్లు సాధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో కనీసం 50 శాతం సీట్లు మహబూబ్?నగర్ విద్యార్థులే సాధించాలనే లక్ష్యంతోనే ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించామని స్పష్టం చేశారు.

ఐ ఐ ఐ టీలో చేరితే నాణ్యమైన విద్యతో పాటు మంచి భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఐ ఐ ఐ టీ కళాశాల అద్దె భవనంలో కొనసాగుతున్నప్పటికీ, నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేశారని, త్వరలోనే సొంత భవనంలోకి కళాశాల మారుతుందని చెప్పారు.

గతంలో ఐ ఐ ఐ టీ పై సరైన అవగాహన లేకపోవడం, విద్యార్థులకు తగిన మార్గనిర్దేశం అందకపోవడం వల్లే అవకాశాలు కోల్పోయామని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా 8వ, 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లోనే కాకుండా వారి తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

శిక్షణా శిబిరంలో బోధన, కంటెంట్, వసతులు, భద్రత అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేర్?టేకర్లు నిరంతరం పర్యవేక్షిస్తారని భరోసా ఇచ్చారు.

ఈ 45 రోజుల శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివితే ఐ ఐ ఐ టీలో సీటు సాధించడం సులభమవుతుందని, భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. శిక్షణలో భాగంగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తరగతులు, వసతి, మంచి భోజనం, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇన్ని అవకాశాలు కల్పించినప్పటికీ సీటు సాధించలేకపోతే అది విద్యార్థుల నిర్లక్ష్యమే అవుతుందని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్?ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, రిటైర్డ్ ఎఎంఓ జగపతి రావు, మహబూబ్?నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్,



# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్, జనవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ): గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ పూర్తి అప్రమత్తతతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సాగాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు అవగాహన ఎక్కువగా ఉంటుందని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా జిల్లా యంత్రాంగం జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె తెలిపారు. మహబూబ్?నగర్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ దరావత్ జానకితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. మహబూబ్?నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, నామినేషన్ ఫారాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలు, రూట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాట్లు పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు రిసెప్షన్,



కౌంటింగ్ కేంద్రాల వద్ద బస్సులు, వాహనాల పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆయా పార్టీ గుర్తులు కేటాయించబడతాయని, మిగతా ప్రక్రియ గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరిగానే ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి మాస్టర్ శిక్షకుల ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈవో వెంకటరెడ్డి, మహబూబ్?నగర్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

**-విద్యుత్,పారిశుద్ధ్యం,నీటి కొరత లేకుండా చూడాలి**

**-ట్రాఫిక్ ఇతర సమస్యలు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ : జనవరి 27ప్రజా జ్యోతి

రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్బాదావత్ సంతోష్ అన్నారు.జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ-సహాయం లతో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులు,ముస్లిం సంఘాలు,మస్జిద్ కమిటీల ప్రతినిధులతో మంగళవారంసమీక్షించి,రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని,పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లుచేయాలని అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా లోని మున్సిపాలిటీలు,గ్రామ పంచాయతీలు,సైతంఅవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకుసూచనలు జారీ చేశామన్నారు.రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఉన్న హైమాస్ట్ లైట్లు,వీధి దీపాలపనితీరును పర్యవేక్షించాలని,మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని,మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.మసీదులవద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యఆరోగ్యశాఖఅధికారికి సూచించారు.అదేవిధంగా మస్జిద్లవద్దడ్రైయినేజీ,అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులువెంటనే చేపట్టాలన్నారు.షాపులు 24 గంటలు నడిపేందుకు అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా,మసీదులకు అవసరమైనమేరత్రాగునీటి సరఫరాను అందిస్తామని,ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని,ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా,విద్యుత్ సరఫరా ఇతర పనులు ఉంటే




వెంటనే తెలియజేయాలని,ముఖ్యంగా ఈద్గాలు,కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. అదేవిదంగా గ్రామపంచాయతీలలో ఉన్న మస్జిద్ల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా పారిశుద్యపనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని,ప్రతి మస్జిద్ వద్ద నిరంతర విద్యుత్‌సరఫరా ఉండేలా చర్యలుతీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద మహిళలు వచ్చే అవకాశము వున్నందున అక్కడఅవసరమైన భద్రతఏర్పాట్లు చేయాలని,మసీదులవద్ద పార్కింగ్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ శాఖ ఇన్చార్జి అధికారి రాజేశ్వరి,జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సిరాజ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్-ఉర్-రహమాన్,వక్ఫ్‌కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్,హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్,ముస్లిం అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు షేక్ మసూద్,ఉపాధ్యక్షులు షేక్ యాఖుబ్ బావజీర్,ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్‌పాల్గొన్నారు.

## ఉచితంగా కొత్త రకం మినుము విత్తనాలు పంపిణీ

వెల్దండ (ప్రజా జ్యోతి) జనవరి 27:

వెల్దండ మండలం పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలోని రైతులకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పాలెం నాగర్ కర్నూల్ జిల్లా లో కొత్తరకం మినుము విత్తనాలను సాగు చేసుకొనుటకు ఫ్రీ( ఉచితం) గా ఇస్తున్నారు కావున మినుము సాగు రైతులు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని సెల్ఫ్ గా పాలెం-( నాగర్ కర్నూల్) జిల్లా కు వెళ్లగలరని గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ కోరారు.



## ఎక్సైజ్ నేరాలలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలం



**కల్వకుర్తి చిన్నవారి 27 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా నాటుసారా బెల్లం రవాణా చేస్తూ పట్టుబడిన పలు బైకులు ఆటోలు ఫోర్ వీలర్ వాహనాలకు నేడు అనగా బుధవారం రోజు హైదరాబాద్ రోడ్డులో మార్కెట్ యార్డ్ నందుగల నూతన ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఇట్టి కార్యక్రమానికి నాగర్కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి సమక్షంలో వేలం జరుగుతుందని ఆసక్తి గలవారు నిర్ణీత రుసుము చెల్లించి వేలంపాటలో సకాలంలో చేరుకోవాలని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

## అంగారంగా వైభవంగా లింగంపల్లి రేణుక ఎల్లమ్మ జాతర

**మొదటి వారంలో భక్తులతో కిటకిటలాడిన ఆలయం**





**నారాయణ పేట్ జనవరి 27 (ప్రజా జ్యోతి)**

లింగంపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర మొదటి వారంలో అంగరంగ వైభవంగా కొనసాగుతోంది జాతరలో భాగంగా వచ్చిన మొదటి మంగళవారం రోజున పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారుఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు భక్తులు తమ మొక్కులను నెరవేర్చుకుంటూ బోనం కుండలు సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు ప్రత్యేక పూజలు హారతులతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయిందిభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టి ట్రాఫిక్ నియంత్రణతో పాటు సహాయక చర్యలు తీసుకున్నారు జాతర సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొంది

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

అలంపూర్,మానవపాడు (ప్రజాజ్యోతి) జనవరి 27: అతివేగం వద్దు నిదానమే ప్రధానం రోడ్డు ప్రమాదాలను తగ్గించి జీవన భద్రతను పెంపొందించడమే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు లక్ష్యమని ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ట్రాఫిక్ నియమాలు పాటించినప్పుడే మీరు కూడా సురక్షితమైన గమ్యానికి చేరగలరు. వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి అతివేగం వద్దని ప్రాణాలు ముద్దు అని ఎంవి బి.రాజు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మానవపాడు లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని,ఎటువంటి వాహనాలైనా అతివేగంగా వెళ్ళవద్దని తెలిపారు. కార్లలోప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.గ్రామంలోని అంగన్వాడీ వర్కర్లు,యువకులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో సాయిబాబా, నాగశేసి,ఖలీం,పరమేష్ నాయుడు,మధు,శ్రీను, మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# కొల్లాపూర్ మున్సిపాలిటీలోని 1.11. 14. వార్డులో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన మంత్రి జూపల్లి





**కొల్లాపూర్ జనవరి 27 ప్రజా జ్యోతి**

పట్టణ కేంద్రం పరిధిలో ఉన్న ఒకటి 1.11.14. వార్డులలో ఉన్న ప్రజలను సమీకరించి ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత వార్డులకు పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు. ఇట్టి సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ ఉన్నారు,14 వ వార్డు జనరల్ వార్డు నుంచి పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా ఉంటే ప్రకటించాలని ప్రజల సమక్షంలో మంత్రి



వివరించారు.గతంలో 16వ వార్డు కౌన్సిలర్గా సిబ్బడి నరసింహారావు పేరును రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు బల్మూరు రామచంద్రరావు తమటం వెంకటస్వామి గౌడ్ వీళ్ల సిబ్బంది నరసింహారావు పేరును బలపరచగా సిబ్బడి నరసింహారావు పోటీ చేస్తున్నాడని ప్రజల అభిప్రాయాల మేరకు ప్రకటించారు. 14వ వార్డు నుండి పోటీ చేస్తున్న సిబ్బడి నరసింహారావు గెలుపుకు వార్డులో ఉన్న ప్రజలు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వార్డు ప్రజల అభిప్రాయాల మేరకు ఒకటో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న పసుల సుజాతను ఎంపిక చేసినట్లు మంత్రి ప్రకటించారు. పశు వుల సుజాత గతంలో టిఆర్ఎస్ పార్టీ నుండి ఓటమి ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్ పసుల సుజాతను కాంగ్రెస్ పార్టీ ఒకటవ వార్డు కౌన్సిలర్ గా పోటీలో ఉంటుందని ఆమెను ఎంపిక చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు. అనంతరం మునిసిపల్ 11వ వార్డు జనరల్ మహిళా స్థానం నుండి స్వప్న శిల్ప భర్త గుండ్రాతి కిరణ్ తేజ గౌడ్ వార్డులో ఉన్న ప్రజల అభిప్రాయాల మేరకు 11.వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేశారు మంత్రి జూపల్లి కృష్ణారావు మునిసిపల్ పరిధిలోని 1. వార్డుకు పసుల సుజాత కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి. 11.వ వార్డు కౌన్సిలర్ స్వప్న శిల్ప గౌడు భర్త గుండ్రాతి కిరణ్ గౌడ్.14 వార్డు నుండి సిబ్బడి నరసింహారావుల ను మంగళవారం రోజు అధికారంగా ఎంపిక చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు.

## అనుమానాస్పదంగా 30 గొర్రెల మృతి

**చిన్నంబావి,జనవరి 27 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి కేంద్రంలో దగడపల్లి గ్రామానికి చెందిన గణమోని గోపాల్?కు చెందిన గొర్రెల మందలో అనుమానాస్పద పరిస్థితుల్లో మొత్తం 30 గొర్రెలు మృతి చెందాయి. సోమవారం రాత్రి 20 గొర్రెలు, మరుసటి రోజు మరో 10 గొర్రెలు మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది.గొర్రెల మందను పరిశీలించడానికి వెళ్లిన గణమోని గోపాల్, ఆయన భార్య అక్కడ మృతి చెందిన గొర్రెలను చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గంగాధర్?తో పాటు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ ఘటనపై స్థానిక వెటర్నరీ డాక్టర్ స్వాతికి సమాచారం అందించగా, ఆమె వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. పంచనామా నిర్వహించి, మూడు గొర్రెలను మహబూబ్?నగర్ ప్రభుత్వ పశు వైద్య ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు.ప్రభుత్వ పశు వైద్య అధికారులు గొర్రెలు ఉన్న ప్రాంతాన్ని కూడా సందర్శించి ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడవుతాయని అధికారులు తెలిపారు.ఇదే సమయంలో గణమోని గోపాల్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా



ఆదుకోవాలని గొర్రెల కాపారులు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు అధికారులను కోరారు. ఈ ఘటనతో దగడపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎల్ఐసి ఏజెంట్ ప్రభాకర్ రెడ్డి మృతి

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 27:**

గద్వాల బ్రాంచ్ సీనియర్ ఏజెంట్ పల్లెపాడు ప్రభాకర్ రెడ్డి రెడ్డి ఏజెంట్ కోడ్ 388-680 ఏజెంట్ మంగళవారం తెల్ల వారుజామున 3 గంటలకు గుండెపోటుతో మరణించడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఐసిఈ యు బంగి రంగారావు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎల్ఐసి బ్రాంచ్ లో ఉన్నటువంటి వారితో కలిసి ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం రంగారావు మాట్లాడుతూ.. హైదరాబాద్ డివిజన్ లియఫీ యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ఏ ఒక్క ఏజెంట్ చనిపోయిన యెడల దహన సంస్కారాల కొరకు గొప్ప సేవా దృక్పథంతో హైదరాబాద్ లియఫీ డివిజన్ నాయకత్వం కల్పించిన ఏజెంట్ల గ్రూపు ఇన్సూరెన్స్ ఫండ్ 25000"ఇరవైఐదు వేల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గద్వాల బ్రాంచ్ లియఫీ నాయకుల ద్వార పల్లెపాడు స్వగ్రామానికి వెళ్లి ప్రభాకర్ రెడ్డి భార్య సరస్వతమ్మ కి అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎల్ఐసి ఆఫీసర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ ఐసిఈయు నాయకులు బంగి రంగారావు,లియఫీ ప్రెసిడెంట్ ఆనంద్,సెక్రటరి మురళి కృష్ణ,సీనియర్ ఏజెంట్ మిత్రులు రజాక్,వెంకటేశ్వర్లు, వీరన్న గౌడ్,టీ.రాజు సహచర ఏజెంట్లు ఉన్నారు.



## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**వెల్దండ( ప్రజా జ్యోతి )జనవరి 27:**

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, పెద్దాపూర్ గ్రామ ఉపసర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి గ్రామ పంచాయతీ కి చెందిన పోలె యాదయ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రిశీద మంజూరు అయినా 23 వేల రూపాయల చెక్కు ను మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలు అత్యవసర సమయంలో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ఆర్థికంగా అండగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లు శ్రీధర్ ప్రసాద్ గౌడ్, మల్లేష్ యాదవ్, నిరంజన్, అంజయ్య, తిరుపతి నాయక్, లలితమ్మ మల్లయ్య, మమత అనిల్ కుమార్, నాయకులు నెంట శ్రీను, ఆంజనేయులు, విజేందర్, వెంకటేష్ సుధాకర్ శివధనుష్, మంగలి తిరుపతి, వెంకటయ్య, అంజి, చాకలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మరిపాకుల సర్పంచ్ చిట్టెమ్మ



**కొల్లాపూర్ జనవరి 27 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండలం పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు 4.8. అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ మరిపాకుల చిట్టెమ్మ వార్డు మెంబర్లు. అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న చిన్నారులకు ప్రభుత్వ అందించే గ్రుడ్లు పాలు సక్రమంగా అందిస్తున్నారా లేదా ఆ అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గర్భవతి బాలింతలకు పౌష్టికాహారం గుడ్లు పాలు అందుతున్నాయా లేవా అని అక్కడ ఉన్న అంగన్వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు చిన్నారులకు బాలింతలకు అందిస్తున్నారా లేదా అని అంగన్వాడి కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసిన మరిపాకుల చిట్టెమ్మ, కార్యక్రమంలో.9వ వార్డు సభ్యులు .బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు. జేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర.13.వ వార్డు సభ్యులు కొత్తపేట కురుమూర్తి.10వ వార్డు సభ్యులు ఖలీల్.7వ వార్డు సభ్యులు శశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ లైబ్రరీ విద్యార్థులకు అందుబాటులో

**కొల్లాపూర్ జనవరి 27 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణంలో ఆధునిక హంగులతో నూతనంగా ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చిన మోడల్ ప్రజా గ్రంథాలయం ప్రజల ముందుకు తీసుకువచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు.విద్యార్థులు మరియు యువత ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకొని తమ లక్ష్యాలను సాధించాలని ఆశిస్తూ ప్రజలందరూ ఈ మోడల్ లైబ్రరీనీ సద్వినియోగం చేసుకోగలరు.

